**PRESS NOTE**

Cr.No. 186/2024 u/ s 77 r/w 3(5) BNS and Sec. 66(E) IT Act of Gudlavalleru PS

Date of offence: Prior to 30-08-2024
Date of registration: 30-8-2024 at 04.30 hrs
Place of occurrence: Gudlavalleru Engineering College Ladies Hostel.

ది. 29-8-2024 వ తేదీ రాత్రి గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో లేడీస్ హాస్టల్ నందు ఉంటున్న ఇంజనీరింగ్ 4th ఇయర్ విద్యార్థినులు తాము ఉంటున్న 3rd ఫ్లోర్ కామన్ వాష్ రూమ్ లలో ఎవరో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసినట్లుగా, తమ యొక్క వీడియోలు బయటకు వస్తున్నట్లుగా తమ తోటి విద్యార్థులు తమకు చెప్పినట్లు, దానిమీదట తమకు ఆందోళనగా ఉన్నట్లు కాలేజీలో ఆందోళన చేపట్టారు. వెంటనే యాజమాన్యం వారిచ్చిన సమాచారం తో పోలీసు వారు అక్కడకు చేరుకొని విద్యార్థినుల అనుమానాలను తెలుసుకున్నారు. విద్యార్థినుల నుండి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు తీసుకుని అదే రాత్రి కేసు నమోదు చేసి, వెంటనే పై అధికారులకు విషయం తెలియజేయటం జరిగినది.

సున్నితమైన సమస్య అయినందున శ్రీ గౌరవనీయులైన ముఖ్యమంత్రి వర్యులు కృష్ణా జిల్లా కలెక్టర్ గారిని, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కృష్ణ జిల్లా వారిని, గౌరవ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారిని మరియు జిల్లాలోని MLAలను అక్కడికి పంపగా వారు విద్యార్థినులతో మాట్లాడి, వారిలో ధైర్యం నింపి, విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినారు.

వెంటనే కృష్ణా జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు మచిలీపట్నం నుంచి Bomb Disposal Team వచ్చి Women and Child Welfare Department అధికారుల సమక్షంలో, విద్యార్థినులలో కొంతమందిని టీమ్ గా ఏర్పాటు చేసి వారి యొక్క సమక్షంలో కామన్ వాష్ రూమ్స్ లను NLJD (Non Lenier Junction Detector) ద్వారా తనిఖీలు చేశారు. ఆ తనిఖీ లోనూ ఏ విధమైన సీక్రెట్ కెమెరాలు కనిపించలేదు.

కేసు సున్నితత్వం మేరకు దీని దర్యాప్తు చేయుటకు ఒక స్పెషల్ టీం 1 WCI, 2 WSIs and 2 WPCs తో ఏర్పాటు చేయటం జరిగినది.

ఆరోపణల యొక్క తీవ్రత మేరకు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు ఎప్పటికప్పుడు కేసు పురోగతి తెలుసుకోవటం జరిగినది. విద్యార్థినులకు భరోసా కల్పించటం జరిగినది.

Sri. G.V.G. Ashok Kumar, IPS., I.G., Eluru Range, M. Ravi Prakash, IPS., P.H.D. Ramakrishna, IPS., ముగ్గురు IPS అధికారులతో హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటం జరిగినది.

అంతేకాక దేశంలోనే ప్రతిష్టాత్మకమైన CERT-In, New Delhi మరియు C.DAC, Pune నుంచి సైంటిస్టు లను పిలిపించి క్షుణ్ణంగా కాలేజీ లోని అన్ని Network systems and Computer related లాగ్స్ ను, Cloud డేటా ను మరియు అన్నిరకాల available data ను విశ్లేషణ చేయటం జరిగినది.

దర్యాప్తులో భాగంగా బాత్ రూమ్ లలోని షవర్ హెడ్ లను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ పరీక్ష నిమిత్తం FSL, మంగళగిరి కి పంపటం జరిగినది.

దర్యాప్తులో భాగంగా విద్యార్థుల వద్ద నుండి 9 Laptop లు, 14 Cell Phones మరియు 1 Tab స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ పరీక్ష నిమిత్తం FSL, మంగళగిరి కి పంపటం జరిగినది.

CERT-In, New Delhi మరియు C.DAC, Pune సైంటిస్టులు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో గల Network Traffic Capture, Firewall Logs, Vulnerability Check లను కూలంకషంగా విశ్లేషణ జరిపినారు. సదరు విశ్లేషణలో కూడా విద్యార్థినుల యొక్క కామన్ వాష్ రూమ్ లలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేయటం గానీ, వాటిని Network System తో అనుసంధానించటం గానీ జరగలేదు అని నిర్ధారించటమైనది.

తదుపరి youtube లో మరియు Social Media లో ఇదే విషయం గురించి తమ, తమ ఛానెల్స్ లో వీడియోలు చేసిన Social Media Influencer లను కూడా గుర్తించి, వారి వద్ద గల సాక్ష్యాధారాలను గూర్చి ప్రశ్నించగా, వారెవ్వరూ కూడా తమ వద్ద లేడీస్ హాస్టల్ బాత్ రూమ్ వీడియోలు ఉన్నట్లుగా చెప్పలేదు. కేవలం విద్యార్థినులతో మాట్లాడి ఆ వివరాలను తమ వీడియోలలో చెప్పినట్లుగా చెప్పారు.

విద్యార్థినులు లేదా అనుమానాలు ఉన్న ఎవరైనా సరే పోలీసు వారి వద్దకు వచ్చి వారి వద్ద ఏమైనా సాక్ష్యాలు ఉంటే ఇవ్వవచ్చని, వారి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని ఫ్లెక్సీల ద్వారా తెలియపరిచడమైనది.

FSL, Mangalagiri వారు పై తెల్పిన అన్నీ Laptop లు, Cellphone లను అత్యాధునిక పద్ధతుల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వాటన్నింటిలో ఎటువంటి బాత్రూం వీడియోలు లేవు అని, అదేవిధంగా బాత్ రూమ్ లలోని షవర్ హెడ్ లను కూడా క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో ఎటువంటి హిడెన్ కెమెరాలు లేవు అని అనాలిసిస్ రిపోర్టును ఇవ్వటం జరిగింది.

తదుపరి, సదరు Laptop లు, Cell Phone ల లోని డేటాను సెపరేట్ గా వేరే హార్డ్ డిస్క్ ల లోనికి ట్రాన్స్ ఫర్ చేసి CERT-In, New Delhi వారికి ఎనాలసిస్ నిమిత్తం పంపగా, వారు కూడా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో కూడా ఎటువంటి బాత్రూంకి సంబంధించిన వీడియోలు లేవు అని నిర్ధారించినారు.

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లేడీస్ హాస్టల్ విద్యార్థినులు చేపట్టిన ఆందోళనలో వారు లేవనెత్తినటువంటి అన్ని రకాల అనుమానాలు మేరకు పోలీసు వారు అన్ని కోణాలలోనూ దర్యాప్తు జరపడం జరిగినది. ఈ దర్యాప్తులో లేడీస్ హాస్టల్ బాత్రూమ్స్ నందు ఎటువంటి హిడెన్ కెమెరాలు లేవు అని, విద్యార్థుల వద్ద కూడా ఎటువంటి బాత్రూం ఫోటోలు గానీ వీడియోలు గానీ లేవు అని FSL పరీక్ష ద్వారా నిర్ధారణ అయినది.

విద్యార్థినులు ఆందోళన చెందనవసరం లేదని, కేసును మెరిట్స్ పై దర్యాప్తు చేసి పూర్తి చేయబడుతుందని తెలియచేయడమైనది.

25/11/2024
Collector
Krishna District

25/11/2024
Superintendent of Police
Krishna District